ఆదిలాబాద్-మంచిర్యాల

నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్


ఆదివారం 09 జూన్ 2024, పేజీలు 06






## మంచిర్యాల నియోజక వర్గంలోని ప్రజలకు విద్య, వైద్యం అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం

**- మంచిర్యాల శాసనసభ సభ్యుడు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు**



**మంచిర్యాల ప్రతనిధి,జూన్08,సూర్య మేజర్ న్యూస్ :** మంచిర్యాల నియోజక వర్గంలోని ప్రజలకు విద్య, వైద్యం అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నానని మంచిర్యాల శాసనసభ సభ్యుడు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు. శనివారం కాలేజ్ రోడ్‌లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో నిర్మిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి,హాజిపూర్ మండలం గుడిపేటలో నిర్మిస్తున్న మెడికల్ కాలేజి పనులను పరిశీలించారు. ఈసందర్భంగా ఎమెల్యే మాట్లాడుతూ, పేద, మధ్య తరగతి ప్రజలకు మేలు చేయాలనే సంకల్పంతో అభివృద్ధి,సంక్షేమ పథకాలను చేపడుతున్నానని తెలిపారు.అందులో భాగంగా మంచిర్యాలలో వైద్య రంగంకు ప్రాధాన్యత ఇస్తున్నానని చెప్పారు.మార్కెట్ కార్యాలయంలో నిర్మిస్తున్న ఆసుపత్రి వచ్చే మార్చి నాటికి పూర్తవుతుందని అన్నారు.



అనంతరం 350 పడకల ఆసుపత్రి ప్రజలకు అందుబాటులోకి వస్తుందని తెలిపారు.అంతేకాకుండా ఐబీ స్థలంలో మాతా, శిశు ఆసుపత్రి, జనరల్ ఆసుపత్రిలో పడకలు పెంచడం వల్ల భవిష్యత్తులో పీజీ మెడికల్ కాలేజ్ వచ్చే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు.ధీంతో మంచిర్యాలలో మెరుగైన వైద్య సేవలు అందుతాయని అన్నారు. ఉన్నత విద్య స్థానికంగా అందించడానికి కృషి చేస్తానని ప్రేమ్ సాగర్ రావు స్పష్టం చేశారు.

### గ్రూప్ -1 పరీక్షకు 4608 మంది

## అభ్యర్థులు హాజరవుతున్నారు



**నిర్మల్ ప్రతినిధి,జూన్ 8, సూర్య మేజర్ న్యూస్** నిర్మల్ జిల్లాలో గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షకు జిల్లా వ్యాప్తంగా 4,068 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతున్నారని జిల్లా నోడల్ అధికారి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తెలిపారు. గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష అభ్యర్థుల కోసం నిర్మల్ జిల్లా కేంద్రంలో 13 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పరీక్షను పకడ్బందీగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసు,ఇతర శాఖల సమన్వయంతో ముందుకెళ్తున్నామన్నారు.

## గ్రూప్ 1 పరీక్ష కేంద్రాల వద్ద

## 144 సెక్షన్: ఎస్పీ



**నిర్మల్ జూన్ 8, సూర్య మేజర్ న్యూస్** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈ నెల 9న నిర్వహించే గ్రూప్1 పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు 144 సెక్షన్ అమలు చేసినట్లు జిల్లా ఎస్పీ జానకీ షర్మిల తెలిపారు. గ్రూప్1 పరీక్షకు జిల్లాలో 13 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.

## అభ్యర్థులు ఈ నెల 9న ఉదయం 10 గం.ల లోపు పరీక్షా కేంద్రంలో ఉండాలి

**- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**



**మంచిర్యాల ప్రతినిధి,08జూన్, సూర్య మేజర్ న్యూస్ :** జిల్లాలో ఈ నెల 9వ తేదీన జరుగనున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష రోజున అభ్యర్థులు ఉదయం 10 గం.ల లోపు పరీక్ష కేంద్రంలో ఉండాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష ఉదయం 10.30 గం.ల నుండి మధ్యాహ్నం 1 గం.ల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఉదయం 9 గం.ల నుండి 10 గం.ల వరకు మాత్రమే అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోనికి అనుమతించడం జరుగుతుందని, 10 గం.ల తరువాత పరీక్షా కేంద్రంలోనికి అనుమతి ఉండదని, అభ్యర్థులు హాల్టికెట్లను టి.జి.పి.ఎస్.సి. వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. అభ్యర్థులకు అందించే వ్యక్తిగత ఓ.ఎం.ఆర్. షీట్లపై సంబంధిత అభ్యర్థుల వివరాలు ముద్రించి వస్తాయని, అట్టి వివరాలతో పాటు, పరీక్ష నియమ, నిబంధనలను సరి చూసుకోవాలని తెలిపారు. అభ్యర్థులు పాటించవలసిన నియమాలను హాల్ టిక్కెట్లపై కూడా ముద్రించడం జరిగిందని, అభ్యర్థులు ఈ నియమాలను తెలుసుకోవాలని తెలిపారు. తరువాయి...2లో

# ఇళ్ల కోసం ఇంకెన్నాళ్లు..వేచి చూసేది..?

**- డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల తాళాలు పగలగొట్టి స్వాధీనం**

**కడెం,జూన్ 8, సూర్య మేజర్ న్యూస్ :** నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను శనివారం రోజున ఇళ్ల తాళాలు పగలగొట్టుకొని ఇళ్లులేని నీరు పేదలు స్వాధీనం చేసుకుంటున్నరు. గత ప్రభుత్వం అనేక మార్లు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కొరకు లబ్ధిదారుల ఎంపిక కొరకు సర్వేలు నిర్వహించి ఇళ్లను పంపిణీ చేయకపోవడంతో, ఇల్లు లేని పేదలు అసహనం వ్యక్తం చేస్తూ, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను తాళాలు పగలగొట్టుకొని స్వాధీనం చేసుకుంటున్నారు.



డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి రెండేళ్లు గడుస్తున్న నేటికీ పంపిణీ చేయకపోవడంతోనే ఇళ్లను స్వాధీనం చేసుకుంటున్నట్లు ఇల్లు లేని పేద ప్రజలు తెలుపుతున్నారు. తమకు ఇల్లు పంపిణీ చేసే వరకు కాళీ చేయమంటున్నారు.

# అభ్యర్థులు ఈ నెల 9న ఉదయం 10 గం.ల లోపు పరీక్షా కేంద్రంలో ఉండాలి

## - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మొదటి పేజీ తరువాయి...**

పరీక్షా కేంద్రంలో 9.30 గం.లకు బయోమెట్రిక్ అటెండెన్స్ ప్రారంభించడం జరుగుతుందని, బయోమెట్రిక్ అటెండెన్స్ ఇవ్వకుండా ఏ అభ్యర్థి కూడా పరీక్ష కేంద్రం నుండి బయటకు వెళ్ళరాదని, ఒకవేళ వెళ్ళినట్లయితే అట్టి అభ్యర్థి ఓ.ఎం.ఆర్. షీట్ పరిగణలోకి తీసుకోబడదని, బయోమెట్రిక్ తీసుకునేందుకు అభ్యర్థుల చేతివేళ్ళపై ఎలాంటి మెహందీ, తాత్కాలిక టాటూస్, ఇతరత్రా ఉండరాదని తెలిపారు. బూట్లు, మొబైల్ ఫోన్లు, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు (కాలిక్యులేటర్, పేజర్, ట్యాబ్లెట్లు, పెన్ డ్రైవ్, బ్లూటూత్ డివైజెస్, వాచ్, మ్యాథమెటికల్ టేబుల్స్, లాగ్బుక్స్, లాగ్ టేబుళ్ళు, వ్యాలెట్, హ్యాండ్బ్యాగ్, జోలాస్, పౌచెస్, రైటింగ్ ప్యాడ్స్, నోట్స్, చాట్స్, లూసీట్స్, జువెల్లరీ, ఇతర ఉపకరణాలు, రికార్డింగ్ పరికరాలు మొదలగు) ను పరీక్షా కేంద్రంలోనికి అనుమతించడం జరుగదని, అభ్యర్థికి సంబంధించిన వస్తువులను భద్రపరచేందుకు ఎలాంటి సౌకర్యం కల్పించడం జరుగదని తెలిపారు. ప్రతి అరగంటకు ఒకసారి సమయాన్ని తెలియజేసేలా గంట మ్రోగించడం జరుగుతుందని, అభ్యర్థులు ఇన్విజిలేటర్ల ద్వారా సమయాన్ని తెలుసుకోవచ్చని తెలిపారు. అభ్యర్థులు తమ వెంట బ్లూ / బ్లాక్ బాల్పాయింట్ పెన్నుతో పాటు ప్రభుత్వంచే జారీ చేయబడిన ఏదైనా ఒక ఫోటో గుర్తింపు కార్డు (పాస్పోర్ట్, పాన్కార్డు, ఓటరు కార్డు, ఆధార్కార్డు, ప్రభుత్వ ఉద్యోగి గుర్తింపు కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ ఇతరత్రా) తీసుకురావాలని, క్రొత్తగా దిగిన పాస్పోర్ట్ సైజ్ ఫోటో హాల్ టిక్కెట్పై అతికించాలని తెలిపారు. హాల్ టిక్కెట్పై ఫోటో సరిగా లేనట్లయితే టి.జి.పి.ఎస్.సి. వెబ్సైట్లో ఉంచిన అండర్ టేకింగ్ నమూనా తీసుకొని 3 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలపై గెజిటెడ్ అధికారుల సంతకం / ఆఖరుగా చదివిన విద్యాసంస్థ ప్రిన్సిపల్ సంతకం తీసుకొని రావాలని తెలిపారు. గ్రూప్-1 పరీక్ష నిర్వహణ కొరకు జిల్లాలో 27 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 9 వేల 384 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని, జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ప్రత్యేక బస్సులు, నిరంతర విద్యుత్ సరఫరా, వేసవి ఉష్ణోగ్రత దృష్ట్యా ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు, మందులు, ప్రథమ చికిత్స కిట్లు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగునీరు ఇతరత్రా అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థుల సందేహాల నివృత్తి, సహాయం కొరకు ప్రత్యేక హెల్ప్ లైన్ నం.08736-250500 ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.



# 60 కిలోల నకిలీ విత్తనాలు,స్వాదీనం

## - ఇద్దరు నిందితుల అరెస్ట్

**మంచిర్యాల టౌన్, జూన్ 8,సూర్య మేజర్ న్యూస్ :**

రామగుండం పోలీస్ కమిషనరేట్ సిపిఎం టాస్క్‌ల బృందాలు,స్థానిక పోలీసు అధికారులు,కృషి చేస్తునట్టు తెలిపారు.నమ్మదగిన సమాచారం మేరకు సిపి టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ సంజయ్,ఎస్సై లచ్చన్న, సిబ్బందితో కలిసి మంచిర్యాల జోన్‌లోని హాజీపూర్ స్టేషన్ పరిధిలోని ముల్కల వద్ద జగిత్యాల జిల్లా కోరుట్ల నుండి మంచిర్యాల వైపు బైక్ పై వస్తున్న ఇద్దరు రెండు అనుమానిత సంచులతో వస్తున్న ఆపి రెండు సంచులను తనిఖీ



చేయగా సుమారు లక్షా ఎనభై వేల (1,80,000/-) రూపాయల విలువైన 60 క్వింటాళ్ల ప్రభుత్వ నిషేధిత (బిటి-3) నకిలీ విత్తనాలు గుర్తించినట్టు తెలిపారు. అనంతరం వారిని విచారించగా వారి పేర్లు గుండవేని రాజశేఖర్, ముచ్చెర్ల సంపత్, అని అ పత్తి విత్తనాలు జగిత్యాల జిల్లా, కోరుట్ల కి చెందిన షాబుద్దిన్ అనే వ్యక్తి వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి మంచిర్యాల ప్రాంతంలోని రైతులకు ఎక్కువ ధరకు అమ్ముటకు తీసుకువెళుతున్నామని తెలిపారు. రాజశేఖర్,సంపత్.తదుపరి విచారణ నిమిత్తం నిందితులు (బిటి) పత్తి విత్తనాలను స్వాదీన పర్చుకొని వాటిని నిందితులను హాజీపూర్ పోలీస్లకు అప్పగించారు.



# జాతీయ లోక్ ఆదాలత్‌లో కేసుల పరిష్కారం




**బోథ్ టౌన్, జూన్ 8, సూర్య మేజర్ న్యూస్**

జాతీయ లోక్ ఆదాలత్ కార్యక్రమంలో భాగంగా బోథ్ కోర్టు పరిధిలో శనివారం సుమారు లోక్ ఆదాలత్ ద్వారా 36 కేసులలో 3975000 రికవరీ సిసి అడ్మిషన్ నేరం ఒప్పుకోవడం వల్లన 18 ఎస్టిసి 103 ఎక్సజ్ 51 రాజీమార్గం ద్వారా 25 కేసులు పరిష్కారం చేయడం జరిగిందని జడ్జి బి హుస్సేన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వామన్ రావ్ దేశ్ పాండే, పిపి శ్రీధర్, న్యాయవాదులు సుభాష్, మెహన్ రావ్ ,అంగద్ కేంద్రే ,పంద్రం శంకర్, ఆడెపు హరీష్, కుమ్మరి విజయ్ కుమార్, జమీర్ దమ్మాపాల్, బోథ్ ఎస్ఐ రాము, బజార్ హత్నూర్ ఎస్ఐ నరేష్, కోర్టు పిసిలు పాల్గొన్నారు.

# సింగరేణి లాభాల వాటా 35% ప్రకటించాలి

**శ్రీరాంపూర్, జూన్ 8, సూర్య మేజర్ న్యూస్:**

సింగరేణి లాభాల వాటా 35% ప్రకటించాలని సీఎండీ బలరాం నాయక్‌ను శనివారం హైదరాబాదులోని సింగరేణి భవన్‌లో కోరిన ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ 2023-2024 ఆర్థిక సంవత్సరం ముగిసి రెండు నెలలు కావస్తున్నా కోడ్ మూలన ఇప్పటి వరకూ ప్రకటించని లాభాల వాటాను, కోడ్ ముగిసిన నేపథ్యంలో వెంటనే ప్రకటించాలని అన్నారు.2022-23 ఆర్థిక సంవత్సరంలో 67.13 మిలియన్ టన్నుల ఉత్పత్తి చేస్తే 33 వేల కోట్ల బిజినెస్ జరిగి 2222 కోట్ల లాభాలు వచ్చాయని దానిలో 32 % అంటే 711.18 కోట్ల రూపాయలు చెల్లించారని. అన్నారు.ఇప్పుడు కొత్తగా బలరాం సీఎండీ బాధ్యతలు చేపట్టాక ఈ ఆర్థిక సంవత్సరానికి గాను కార్మికులు కష్టపడి రికార్డ్ స్థాయిలో 70.12 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేశారని. అందుకు గాను 37 వేల కోట్ల బిజినెస్ జరిగిందని దీనికి కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహకారం కూడా ఉందని.గతంతో పోలిస్తే ఈ ఆర్థిక సంవత్సరానికి గాను రికార్డ్ స్థాయిలో ఉత్పత్తి సాధించిన కార్మికుల కోసం ఈ సారి లాభాల వాటా 35 % ప్రకటించాలని కోరారు.

క్రీడా రంగంలో మంచిర్యాల జిల్లాను

# ముందంజలో ఉంచాలి

## - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్







**మంచిర్యాల,08జూన్,సూర్య మేజర్ న్యూస్:**

క్రీడా రంగంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో రాణించి మంచిర్యాల జిల్లాను ముందంజలో ఉంచాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని గ్రీన్సిటీలో గల మాస్టర్స్ బ్యాడ్మింటన్ అకాడమీలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ పోటీలను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్తో కలిసి ప్రారంభించి బ్యాడ్మింటన్ ఆడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బ్యాడ్మింటన్ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ క్రీడా రంగంలో తీర్చిదిద్దడం అభినందనీయమని అన్నారు. జిల్లా క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబచిరి రాష్ట్ర, జాతీయ,అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. అనంతరం జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ ర్యాంకింగ్ టోర్నమెంట్లలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన, జాతీయ స్థాయి పోటీలలో పాల్గొన్న క్రీడాకారులను మెమోంటోలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పుల్లూరి సుధాకర్, ముఖ్య సలహాదారు గాజుల ముఖేష్ గౌడ్, కోశాధికారి సత్యపాల్రెడ్డి, సంయుక్త కార్యదర్శి రమేష్రెడ్డి, కార్యవర్గ సభ్యులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 10వ తేదీ నుండి ప్రజావాణి కార్యక్రమం యధాతథం

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 8 జూన్ సూర్య మేజర్ న్యూస్**

లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో తాత్కాలికంగా నిలిపివేయబడిన ప్రజావాణి కార్యక్రమం ఈనెల 10వ తేదీ నుండి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ఒక ప్రకటనలో తెలిపారు. లోక్ సభ ఎన్నికలలో జిల్లా అధికారులు, సిబ్బంది ఎన్నికల విధులలో నిమగ్నమై ఉండటం వలన ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా నిలిపివేయడం జరిగిందని, ఈనెల 10వ తేదీ నుండి ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతుందని, ఈ విషయాన్ని గమనించి వివిధ సమస్యల పరిష్కారం కొరకు అర్జీదారులు తమ దరఖాస్తులను అందజేయవచ్చని తెలిపారు.



## రామోజీరావు మృతి తీరని లోటు

**నిర్మల్ జూన్ 8, సూర్య మేజర్ న్యూస్**



ఈనాడు గ్రూపు సంస్థల అధినేత రామోజీరావు మృతిపై మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. రామోజీరావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. రామోజీరావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రంగం ఏదైనా విలువలు, నాణ్యతకు పెద్ద పీట వేశారని, ఒక సామాన్య కుటుంబంలో పుట్టి అద్భుత విజయాలు సాధించిన రామోజీరావు మరణం మీడియా రంగానికి, యావత్ తెలుగు జాతికి తీరనిలోటని పేర్కొన్నారు.

## జెసిబిను దగ్ధం చేసిన గుర్తుతెలియని వ్యక్తులు



**ఇచ్చోడ,జూన్08,సూర్య మేజర్ న్యూస్ :**

ఇచ్చోడ మండలంలోని బావజీపేట గ్రామ శివారులో గల అటల్ ప్రాంతంలో కందకారు తవ్వుతున్న జేసిబి శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటికీ దగ్ధం చేశారు. ఈ విషయమై కేటీఆర్ ఎఫ్ఆర్ఓ గణేష్ను వివరణ కోరగా కందకాల పనులు నిర్వహిస్తున్న సమయంలో కొందరు వ్యక్తులు ఆందోళన చేపట్టారని,అటవీ భూముల్లో కందకాల నిర్వహిస్తున్న సమయంలో పలువురు రైతులు ఆందోళన చేస్తున్నట్లు తెలిందని, ఇచ్చోడలోని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఎఫ్.ఆర్. ఓ. తెలిపారు.

## అక్షరానికి సామాజిక బాధ్యత ఉందని నిరూపించిన వ్యక్తి రామోజీరావు



**మందమర్రి టౌన్, జూన్ 8, సూర్య మేజర్ న్యూస్.**

పద్మవిభూషణ్ పురస్కార గ్రహీత, ఈనాడు, ఈటీవీ మీడియా సంస్థ సామ్రాజ్యాధినేత, అక్షరానికి సామాజిక బాధ్యత ఉందని నిరూపించిన వ్యక్తి చెరుకూరి రామోజీరావు లేని లోటు ఎప్పటికీ తీర్చలేనిదని, తెలుగు జాతి ఉన్నంత కాలం రామోజీ రావు గుర్తుంటారని మంచిర్యాల జిల్లా నృత్య కళాకారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సునార్కర్ రాంబాబు అన్నారు. రామోజీరావు అకాల మరణానికి సంతాపం తెలుపుతూ శనివారం పట్టణంలో సంఘం ఆధ్వర్యంలో రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ కష్టపడితే సాధించలేనిది ఏమీ లేదని నిరూపించిన వ్యక్తి రామోజీరావు అని అన్నారు. భారతీయ మీడియా, చలనచిత్ర, టెలివిజన్ పరిశ్రమకు రామోజీరావు చేసిన సేవలు చరిత్రపుటలో సువర్ణ అక్షరాలతో లిఖించబడతాయన్నారు. ఎన్నో ఏళ్ల నుండి నేటి వరకు ఈటీవీలో ధమ్ ధిధమ్, ఢీ వంటి డాన్స్ షోలు, జబర్దస్త్ వంటి కామెడీ షోలు నిర్వహించి, ఎంతో మంది గ్రామీణ, పట్టణ కళాకారులకు వేదికనిచ్చిన గొప్ప వ్యక్తి రామోజీరావు అని కొనియాడారు. ఆ మహనీయుడి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు ఎల్ మోహిని, సభ్యులు వనిత, ఇప్ప వెంకటేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎస్ఐ చర్చి ఆధ్వర్యంలో బేబి కిట్లు పంపిణీ

**మందమర్రి టౌన్, జూన్ 8, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి మార్కెట్ ప్రాంతంలోని సిఎస్ఐ చర్చ్ ఆధ్వర్యంలో శనివారం అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాలింతలకు బేబీ కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ పాల్గొని సంస్థ చేస్తున్న సేవలను అభినందించారు. చర్చి ఫాదర్ రెవ. జెర్మీయా చేతుల మీదుగా బేబీ కిట్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ వైద్యులు రమేష్, డాక్టర్ సంజయ్ లు మాట్లాడుతూ సిఎస్ఐ చర్చి ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండడం గొప్ప విషయమని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం బాలింతలు



పౌష్టికాహారం తీసుకోవడం వలన కలిగే లాభాలు, తీసుకోకపోతే





కలిగే అనర్థాలపై బాలింతలకు వైద్యులు అవగాహన కల్పించారు. చిన్నారులకు, మహిళలకు చేతులు శుభ్రపరచుకునే విధానం గురించి వివరించడంతోపాటు, సబ్బుతో చేతులు శుభ్ర పరుచుకోవడం కలిగే లాభాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్ రెవ జేర్మీయా, పర్యవేక్షకులు కే సురేఖ, అకౌంటెంట్ మోహన్, సభ్యులు రాజారత్నం, రాజశేఖర్, సునీల్, పద్మారావు, నవీన్, వినోద్, చరణ్, కమల్, సాయ్యేల్ తదితరులు పాల్గొన్నారు.

## రామోజీరావుకు టీయూడబ్ల్యూజే ఐజేయు నివాళి

**నిర్మల్ జూన్ 8, సూర్య మేజర్ న్యూస్**

ఈనాడు సంస్థల అధినేత, మీడియా దిగ్గజం చెరుకూరి రామోజీరావు (88) శనివారం తెల్లవారు జామున మృతి చెందారు. ఆయన మృతి పట్ల టీయూడబ్ల్యూజే ఐజేయు నిర్మల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొండూరి రవీందర్, భూమయ్య సంతాపం వ్యక్తం చేశారు. పలు రంగాల్లో వ్యాపారవేత్తగా, మీడియా సంస్థల వ్యవస్థాపకుడు రామోజీరావు అందించిన సేవలను స్మరించుకున్నారు.





## ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు



**కడెం,జూన్ 8, సూర్య మేజర్ న్యూస్ :**

ఆయిల్ ఫామ్ సాగులో తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చని కడెం మండల ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి మౌనిక అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో కడెం,దస్తురాబాద్ మండలాల రైతులకు ఆయిల్ ఫామ్ పంటల సాగుపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగు కొరకు సాగునీరు,ఎరువులు, పంటలకు ఆశించే తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు వివరించి అవగాహన కల్పించారు. అలాగే ఆయిల్ ఫామ్ పూత మరియు కోతను కత్తిరించే పరికరాలను చూపించి వివరించారు. ఆయిల్ ఫామ్ సాగుతో తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చని అవగాహన కల్పించారు.

## కొనసాగుతున్న బడి బాట కార్యక్రమం



**నిర్మల్ జూన్ 8, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని 42వ వార్డులో నిర్వహిస్తున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట శనివారం కొనసాగింది. బడిబాట కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు వార్డుల్లో ఇంటింటా తిరుగుతూ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అవగాహన చేపట్టారు.ప్రభుత్వ పాఠశాల ప్రయోజనాలను తల్లిదండ్రులకు వివరించారు.

## కడుపునొప్పి భరించలేక యువకుడి ఆత్మహత్య

**వాంకిడి, జూన్ 8,సూర్య మేజర్ న్యూస్,**

కడుపు నొప్పి భరించలేక ఓ యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన శుక్రవారం మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై సాగర్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కనర్గం గ్రామానికి చెందిన జాడి కమలాకర్ కు ఇద్దరు కూతుళ్లు ఒక కొడుకు కళ్యాణ్(20) సంతానం కలరు. కళ్యాణ్ జిల్లా కేంద్రంలో బైక్ మెకానిక్ గ్యారేజ్ నడుపుతుండే వాడు. అలాగే గత కొన్ని నెలలుగా కడుపు నొప్పితో బాధపడుతుండేవాడు. దీంతో క్రమంగా మద్యానికి బానిసయ్యాడు. ప్రతీ రోజు మద్యం తాగి ఇంటికి వస్తుండటంతో కుటుంబ సభ్యులు మద్యం మానేయాలని మందలించేవారు. శుక్రవారం మధ్యాహ్నం ఆసిఫాబాద్ లో కంప్యూటర్ కోర్సు నేర్చుకుంటున్న చెల్లెలిని ద్విచక్ర వాహనంపై కనర్గాం గ్రామంలోని ఇంటికి తీసుకు వచ్చాడు. కొంత సేపటి తర్వాత బయటికి వెళ్ళొస్తానని కుటుంబ సభ్యులకు చెప్పి పక్కనే ఉన్న పెరట్లోకి వెళ్లి మద్యం సేవించాడు. అదే మత్తులో అక్కడే ఉన్న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కొద్ది సేపటికి అరుపులు వినిపించడంతో కుటుంబ సభ్యులతో పాటు ఇరుగు పొరుగు వారు గమనించి పురుగుల మందు తాగినట్లు గుర్తించారు. మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో స్థానికంగా ఉన్న కారులో కాగజ్నగర్లోని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. అక్కడి నుంచి అంబులెన్స్ సహాయంతో ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. శుక్రవారం రాత్రి మృత దేహాన్ని ఆసుపత్రిలోని మార్చురిలో భద్రపరిచి శనివారం ఉదయం శవ పరీక్ష నిర్వహించారు. శనివారం మృతుడి తండ్రి కమలాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై సాగర్ తెలిపారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం 09 జూన్ 2024

## జెకె నగర్ కాలనీలోకి వరద నీరు రాకుండా అడవిలో ఉన్న చెక్ డ్యాములు కాలువలను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

**ఖానాపూర్ రూరల్, జూన్ 8 సూర్య మేజర్ న్యూస్**

ఖానాపూర్ పట్టణంలోని జెకె నగర్ కాలనీలో వర్షాకాలం అడవిలో నుంచి వస్తున్న వరద నీరు రాకుండా అడవిలోకి వెళ్లి వరద నీరు వస్తున్నా చెక్ డ్యాములు కాలువాలను కాలనీవాసులతో కలసి వెళ్లి పరిశీలించిన ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో దృష్టిలో ఉంచుకుని ముందస్తు జాగ్రత్త అడవిలో ఉన్నటువంటి చెక్ డ్యాములు కాలువల ద్వారా జెకె నగర్ కాలనీకి వస్తున్న వరద నీరు రాకుండా చర్యలు చేపట్టామని అడవిలో నీరు కాలనీలోకి రాకుండా సంబంధిత అడవి అధికారులతో ఫోన్లో మాట్లాడి చర్యలు తీసుకోవాలని అన్నారు



ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నేత మాజీ డిస్టిక్ కో ఆప్షన్ మెంబర్ యూసుఫ్ అహ్మద్ ఖాన్, చక్రం రాములు, వెంకటేష్, రాజు, మల్లేష్, సాగర్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కోడ్ ముగిసింది.. ఇక అభివృద్ధి పనులే మిగిలాయి




**నిర్మల్ జూన్ 8, సూర్య మేజర్ న్యూస్**

ఎన్నికల కోడ్ ముగియడంతో నిర్మల్ జిల్లాలోని మూడు మున్సిపాలిటీ పరిధిలో గల సమస్యలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. మూడు మున్సిపాలిటీ పరిధిలో 80 వార్డులు ఉండగా 180 పనులు చేపట్టాల్సి ఉంది. కాలనీలలో సీసీ రోడ్లు, మురికి కాలువలు, పారిశుధ్యం, సుందరీకరణ, వంటి ఇతరత్రా పనులు ఉన్నాయి. ఈ పనులపై అధికారులు ప్రభుత్వానికి నివేదికలు పంపించినట్లు చెబుతున్నారు.గత సంవత్సరం వర్షాకాలం అనుభవించిన కష్టాలు వర్ణనాతీతం సరియైన మురికి కాలువలు లేక మురికి నీరు వర్షం నీరు కలిసి ఇళ్లల్లోకి ప్రవేశించిన ఘటనలు గుర్తు చేసుకుని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు అందుకని త్వరితగతిన మురికి కాలువలు రోడ్లు,పరిసరాల శుభ్రత చేపట్టాలని చాలాచోట్ల చెత్త సేకరణ బండ్లు రాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు వర్షాలు ప్రారంబానికి ముందే త్వరితగతిన తగిన చర్యలు తీసుకుంటారని పట్టణవాసులు తమ ఆవేదన వ్యక్తం చేసుకుంటున్నారు.

## ఇంటింటా మిషన్ భగీరథ సర్వే

**నిర్మల్ జూన్ 8, సూర్య మేజర్ న్యూస్**

మిషన్ భగీరథ సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటా సర్వే చేపట్టనున్నారు.పట్టణం నుంచి గ్రామాలలో మిషన్ భగీరథ లీకేజీలు,కుళాయిలు, మరమ్మతులు అసంపూర్తి పనులను ఈ సర్వేలో గుర్తించనున్నారు. దీనికోసం ప్రత్యేక యాప్ రూపొందించి రోజుకు 20, 25 ఇళ్ళలో సర్వే చేస్తారు. సమస్యలపై త్వరలో సర్వే చేపడతారని మిషన్ భగీరథ ఈఈ సందీప్ తెలిపారు.



## సివిల్ సప్లై హమాలి కార్మికుల రేట్ల పెంపుకై చలో కమిషనర్ భవన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి - ఏఐటియుసి.జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్

**ఆసిఫాబాద్ ప్రతినిధి 8 జూన్ సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో సివిల్ సప్లై కార్పొరేషన్‌లో పనిచేస్తున్న హమాలీ కార్మికుల రేట్లు క్వింటాల్కు ఎగుమతి దిగుమతి రూ.40/- పెంచాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ డిమాండ్ చేసారు,శనివారం రోజున సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి.) జిల్లా కమిటీ సమావేశం ఆసిఫాబాద్ మార్కెట్ లో జరిగింది, ఈ సందర్భంగా ఏఐటియుసి. జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ మాట్లాడుతూ హమాలి కార్మికుల రేట్లు



పెంపు, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 10న జరిగే చలో సివిల్ సప్లై కమిషనర్ భవన్(హైదరాబాద్) కార్యక్రమాన్ని జిల్లాలోని హమాలీ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.హమాలీ కార్మికులకు రెండు సంవత్సరాలకు ఒకసారి పెంచేందుకు గత ప్రభుత్వాలు జీవో విడుదల చేశాయని దాని ప్రకారం జనవరి 2024 సంవత్సరం నుండి హమాలీ కార్మికుల రేట్లు పెంచాలని కానీ రాష్ట్ర ప్రభుత్వం ఆరు నెలలు గడిచిన పట్టించుకోవడంలేదని అన్నారు హమాలీ కార్మికులు చాలీచాలని వేతనాలు తీసుకుంటూ ప్రభుత్వం కార్పొరేషన్ ద్వారా అందించే నిత్యవసర వస్తువులను పేద బడుగు బలహీన వర్గాలకు అందించడంలో అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు కానీ హమాలీ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం శ్రమ దోపిడీగురిచేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి అనేకసార్లు తీసుకెళ్లిన రేపు మాపు అంటూ కాలయాపన చేస్తుంది, తప్ప సమస్యలను పరిష్కరించడం లేదని అన్నారు హమాలి కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని ప్రతి కార్మికునికి ఈ ఎస్ ఐ పి ఎఫ్ బోనస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు హమాలీ కార్మికులకు బెనిఫిట్స్ పెన్షన్ సౌకర్యం 50 సంవత్సరాలు నిండిన హమాలీ కార్మికులకు నెలకు పదివేల రూపాయల పెన్షన్ సౌకర్యం కల్పించాలని అన్నారు,మహిళా స్వీపర్లకు నెలకు రూ.10వేలు వేతనాలు ఇవ్వాలని,హమాలీ కార్మికులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై హమాలి వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి.) జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ తోపాటు దత్తు, దింకర్, శంకర్,సుధాకర్, రాజన్న, సందీప్‌లు పాల్గొన్నారు.

## బీరవెల్లిలో చేప మందు ప్రసాదం పంపిణీ

**సారంగాపూర్ జూన్ 8 సూర్య మేజర్ న్యూస్**

సారంగాపూర్:మండలంలోని బీరవెల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల అవారణలో శనివారం మృగశిరకార్తెను పురష్కరించుకుని సగ్గం కృష్ణ సోదరులు ఉబ్బస వ్యాధిగ్రస్తులకు ఉచిత చేప ప్రసాదం(మందు) పంపిణీ చేశారు. ఉదయం నుండి నిర్మల్ జిల్లాతో పాటు వివిధ జిల్లాలనుండి రెండు వేల మంది వ్యాధిగ్రస్తులు తరలివచ్చి చేప ప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా చేప మందు కోసం వచ్చిన వారికి గ్రామ అభివద్ధి కమిటీ అధ్వర్యంలో తాగునీరు, టెంటు కుర్చీలు ఏర్పాటు చేయగా స్థానిక ఎస్సై చంద్రమోహన్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పంచాయతీ కార్యదర్శి మోహినొద్దిన్, కరోబారి రాజేశ్వర్లు వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.



## ఆకేనపల్లిలో మండల ప్రాథమిక పాఠశాల ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం



**బెల్లంపల్లి, జూన్ 8, సూర్య మేజర్ న్యూస్:**

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శనివారం ఇంటింటి సర్వేను బెల్లంపల్లి మండల నోడల్ ఆఫీసర్ ఆకెనపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సాధు లింగయ్య పర్యవేక్షణలో ప్రతి ఇంటికి వెళ్లి బడి ఈడు ఉన్న పిల్లల వివరాలను తెలుసుకొని ప్రభుత్వ బడి యొక్క ప్రాముఖ్యతను పిల్లల తల్లిదండ్రులకి తెలియజేస్తూ ప్రభుత్వ బడులలో కల్పిస్తున్న ఉచిత సౌకర్యాలను ప్రతి ఒక్కరికి తెలియపరుస్తూ ప్రభుత్వ బడిలో విద్యతో పాటు నైతిక విలువలను నేర్పించే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించమని పిల్లల యొక్క తల్లితండ్రిని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆకేనపల్లి మండల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జేరిపోతుల రాజేశ్వరి,పాఠశాల ఉపాధ్యాయురాలు కే.జ్యోతి, జడ్పీహెచ్ఎస్ ఆకేనపల్లి పాఠశాల ఉపాధ్యాయురాలు అపర్ణ మరియు అంగన్ వాడి టీచర్ పద్మ, అమ్మ ఆదర్శ పాఠశాల వి.ఓతోకల వనిత,పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జీరో ట్రాన్సాక్షన్ చేసే మీసేవ సెంటర్ల పైన తగిన చర్యలు



**ఆదిలాబాదు టౌన్,జూన్08,సూర్య మేజర్ న్యూస్ :**

ఇ.డి.యం. రవి కలెక్టరేట్ స్థానిక తాంసి బస్టాండ్‌లో గల బట్టు రాజేందర్ మీసేవ సెంటర్‌ను శుక్రవారం పరిశీలన చేశారు. మీసేవ వి.ఎల్.ఇ లకి సాంక్షన్ అలాట్ చేసిన స్థలంలోనే మీసేవ నడిపియాలని అదేవిధంగా స్టేషనరీ రిజిస్టరు కచ్చితంగా అప్డేట్‌గా ఉంచాలని సూచించారు.అలాగే రాష్ట్ర ఆదేశాల మేరకు మీసేవ ఆపరేటర్ ఇచ్చేటటువంటి రిసిప్ట్ పైన టీఎస్టీఎస్‌కి బదులుగా టీజీటీఎస్ స్టాంపు చేసుకొని రిసిప్ట్ పైన చూసుకొని స్టాంపు వేసి సిటిజెన్స్‌కి ఇవ్వవలసిందిగా చెప్పారు. మీసేవ అందిస్తున్న ఆపరేటర్లు సర్వీసులు ఇవ్వకుండా జీరో ట్రాన్సాక్షన్స్ అయి ఉంటే వాటిపైన రాష్ట్ర ఈఎస్డి ఆఫీస్ ఆదేశాల మేరకు తగిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

### బాధిత కుటుంబాన్ని పరామర్శించిన

## డిసిసి అధ్యక్షుడు శ్రీహరి రావు

**సారంగాపూర్ జూన్ 8 సూర్య మేజర్ న్యూస్**

సారంగపూర్ మండలంలోని దుర్గానగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త జాదవ్ పండిథ్ గారి కుమారుడు జాదవ్ కృష్ణ (14) శుక్రవారం మధ్యాహ్నం పిడుగుపాటుతో మరణించడంతో వారి కుటుంబాన్ని శనివారం నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు కుచాడీ శ్రీహరి రావు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



గ్రూప్-1 పరీక్ష కేంద్రాల వద్ద

# పటిష్టమైన బందోబస్తు

**- మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా 27 సెంటర్ల - పరీక్ష రాయనున్న 9384 మంది అభ్యర్థులు- పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్**

**మంచిర్యాల టౌన్, జూన్ 8,సూర్య మేజర్ న్యూస్ :**



తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టి.జి.పి.యస్.సి.) ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న గ్రూప్-2 ప్రిలిమినరీ పరీక్షకు పోలీసు శాఖ తరపున్న అన్నిరకాల భద్రత పరమైన ఏర్పాట్లు చేసినట్లు రామగుండము పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్. తెలియజేశారు. రామగుండము పోలీస్ కమీషనరేట్ వ్యాప్తంగా 41 సెంటర్లలో మొత్తం 15,482 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని, పరీక్షకు వచ్చే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా, పట్టణ ప్రధాన రోడ్డులు, చౌరాస్తాలలో సూచిన బోర్డులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుదని,పరీక్ష కేంద్రం పరిసర ప్రాంతాలలో సభలు, ఊరేగింపులు,ర్యాలీలు లాంటివి నిర్వహించ కూడదని,అనవసరంగా గుంపులు,గుంపులుగా ఎవ్వరూ కూడా పరీక్ష కేంద్రం పరిసరాలలో తిరగటానికి అనుమతి లేదన్నారు.పరీక్షా కేంద్రం పరిసర ప్రాంతాల్లో ఎలాంటి జిరాక్స్ షాపులు తెరిచి ఉంచరాదని షాపు యజమానులకు సూచించారు.బయోమెట్రిక్ విధానం ద్వారా అటెండెన్స్ తీసుకోవడం జరుగుతుందని,అభ్యర్థులు బయోమెట్రిక్, వెరిఫికేషన్ సిబ్బందికి సహకరించవలసిందిగా సూచించారు.పరీక్ష రోజున ఉదయం 9 గంటల నుండి అభ్యర్థులను పరీక్షా కేంద్రం లోనికి అనుమతి ఇస్తారని,10 గంటలకు పరీక్షా కేంద్రం గెట్ మూసివేయడం జరుగుతుందని,10 గంటల తర్వాత ఒక నిమిషం ఆలస్యంగా వచ్చిన ఎవ్వరిని లోపలికి అనుమతించడం జరగదు.ఎగ్జామ్ కు వచ్చిన అభ్యర్థులు హాల్ టికెట్ నందున్న నియమనిబంధనాలు తప్పకుండా పాటించాలన్నారు.అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఒక కలర్ ఫోటో, ఒరిజినల్ ఆధార్ కార్డు/ డ్రైవింగ్ లైసెన్స్/ఉద్యోగి గుర్తింపు కార్డ్/ఓటర్ గుర్తింపు కార్డ్ ఏదైనా ఒకటి తప్పనిసరిగా తీసుకొని రావాల్సి ఉంటుందని అన్నారు.హాల్ టికెట్ నందు ఫోటో సరిగ్గా కనిపించకపోయినట్లైతే 3-కలర్ ఫోటోలు తీసుకొని,హాల్ టికెట్ పై గెజిటెడ్ అధికారి సంతకం చేయించుకొని రావలసి ఉంటుందిఅన్నారు.అభ్యర్థులు తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాన్ని ముందస్తుగా చూసుకున్నట్లయితే, పరీక్ష రోజు పరీక్ష కేంద్రానికి సులువుగా చేరుకోవచ్చు.ఎగ్జామ్ రాయడానికి (బబ్లింగ్) బ్లాక్ లేదా బ్లూ బాల్ పెన్ను మాత్రమే అనుమతిస్తారని అన్నారు. ఎగ్జామ్స్ హాల్ లోనికి మొబైల్ ఫోన్స్,స్మార్ట్ వాచ్,కాలిక్యులేటర్స్,వైట్ పేపర్స్,పెన్ డ్రైవ్స్, టాబ్లెట్స్,హియరింగ్ సొల్యూషన్స్ సంబంధించిన గాడ్జెట్స్ అనుమతించడం జరగదన్నారు.ఎగ్జామ్ పూర్తి అయిన తర్వాత ఒంటిగంట వరకు ఎవ్వరిని బయటకు పంపడం జరగదని,అభ్యర్థులు ఎగ్జామ్ రాసిన తర్వాత ప్రశ్నాపత్రం తమతో పాటు తీసుకువెళ్ళడానికి వీలుగా ఉంటుంది అన్నారు.అభ్యర్థులు ఎవరైనా మాల్ ప్రాక్టీస్, మాస్ కాపింగ్ చేసినట్లు తెలితే చట్టరీత్య కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

బెల్లంపల్లి సింగరేణి ఏరియా

## ఆసుపత్రి ఎదుట ఏఐటిసి ధర్నా

**- ఏఐటీయూసీ సెంట్రల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ మిట్టపల్లి వెంకటస్వామి**

**బెల్లంపల్లి, జూన్ 8, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలో గల సింగరేణి ఏరియా ఆసుపత్రిని మూసి వేసేందుకు సింగరేణి యాజమాన్యం చేస్తున్న కుట్రలను వెంటనే నిలిపివేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏ ఐ టీ యూ సీ )సెంట్రల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ మిట్టపల్లి వెంకటస్వామి అన్నారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శనివారం బెల్లంపల్లి సింగరేణి



ఏరియా ఆసుపత్రి ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ దాదాపు 80 ఏళ్ల చరిత్ర గల బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రిలో పూర్వం 250 పడకలు ఉండేవన్నారు. ఆసుపత్రిని సింగరేణి యాజమాన్యం నిర్వీర్యం చేస్తూ వచ్చిందన్నారు. నేడు ఈ ఆస్పత్రిని కేవలం 70 పడకలకే కుదించి ఉన్న సిబ్బందిని ఇతర ఏరియాలకు బదిలీలు చేస్తూ పదవి విరమణ చేసిన సిబ్బంది స్థానంలో కొత్తవారిని ఎందుకు నియమించడం లేదో సింగరేణి యాజమాన్యం కార్మికులకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. బెల్లంపల్లిలో నివసిస్తున్న వేలాదిమంది కార్మికులకు,వారి కుటుంబీకులకు నాణ్యమైన వైద్యసేవలందించాలని ఆయన యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. గత కొంత కాలంగా దశలవారీగా వార్డులను మూసివేసి చివరగా అత్యవసర వైద్య సేవలందించే క్యాజ్ వాలిటీ లో కార్మికులకు చికిత్సలు చేసి ఇన్ పేషెంట్ లుగా ఉంచడం గర్హనీయమన్నారు. బెల్లంపల్లిలో దాదాపు 10 వేల మందికి పైగా సింగరేణి కార్మికులు,వారి కుటుంబీకులు నివసిస్తున్నారని వీరికి బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రిలోనే వాన్యమైన వైద్య చికిత్సలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు.బెల్లంపల్లిలో అన్ని రకాల రవాణా సౌకర్యాలు మెండుగా ఉన్నాయని తెలిపారు. ఈ ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి గా అభివృద్ధి పరచాలని వెంకటస్వామి సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. అభివృద్ధి పరచాల్సిన ఈ ఏరియా ఆసుపత్రిని ఎందుకు మూసి వేస్తున్నారో కార్మిక వర్గానికి సింగరేణి సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కొద్దిరోజుల క్రితం మూసివేసిన మెయిల్, ఫిమేల్ ,ఆర్థో ,గైనిక్ వార్డులను వెంటనే పునరుద్ధరించాలని ఆయన తెలిపారు. బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి సత్వర చర్యలు తీసుకోకుంటే బెల్లంపల్లి ఏరియాలో గనులు,డిపార్ట్ మెంట్లలో త్వరలో సమ్మెను చేపడతామని ఆయన హెచ్చరించారు. ఆసుపత్రిని పరిరక్షించుకునేందుకు దశలవారీగా అనేక రకాల ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని అందుకు సింగరేణి సీఅండ్ఎండీ బాధ్యత వహించాలని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచి సెక్రటరీ దాగం మల్లేష్, బెల్లంపల్లి ,గోలేటి బ్రాంచిల ఇంచార్జీ చిప్ప నర్సయ్య, నాయకులు డి.ఆర్ శ్రీధర్, శ్రీనివాస్, పెద్ద సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**ఇంద్రవెల్లి ,జూన్08,సూర్య మేజర్ న్యూస్ :**

మండలంలోని దొంగర్గావ్ గ్రామంలో గురువారం కురిసిన భారీ వర్షానికి పిడుగు పడి భార్య భర్తలు అనక సంతోష్, స్వప్న లు మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ దంపతులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు 20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటుమని హామీ ఇచ్చారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముకాడే ఉత్తం,కాంగ్రెస్ నాయకులు జితేందర్ వున్నారు.

## స్మార్ట్ కిడ్స్ పాఠశాలపైన చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి



**మంచిర్యాల టౌన్, జూన్ 8,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న స్మార్ట్ కిడ్స్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్యకు వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా,కమర్షియల్ బిల్డింగ్లో విద్య బోధన,ఆటస్థలం లేదు,సెట్బ్యాక్ లేదు,ఫైర్ సేఫ్టీ లేకుండా వారికి ఇష్టం వచ్చినట్లుగా పాఠశాలను నడిపిస్తున్నారు అని అన్నారు.ఇలాంటి పాఠశాల పైన తక్షణమే చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారినట్లు తెలిపారు. అధికారులు స్పందించి పాఠశాల పై చెర్యలు తీసుకోకపోతే ఐక్య విద్యార్థి సంఘాలు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో చిప్పకుర్తి శ్రీనివాస్ తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక రాష్ట్ర కార్యదర్శి, జుమ్మిడి గోపాల్ నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్కే సల్మాన్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ,పురెల్ల నితీష్ కుమార్ నేషనల్ లిస్టు స్టూడెంట్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు చట్టాల పైన

# అవగాహన సదస్సు

**ఆసిఫాబాద్ ప్రతినిధి 8 జూన్ సూర్య మేజర్ న్యూస్**

బాలికలు, మహిళల రక్షణ కోసమే షీ టీంలు పనిచేస్తున్నాయని ఆసిఫాబాద్ షీ టీం ఇంచార్జ్ సునీత అన్నారు. జిల్లా ఎస్పీ కే .సురేష్ కుమార్ ఆదేశాల మేరకు శనివారము ఆసిఫాబాద్ జిల్లాలోని రెబ్బెన మండలం లో గల కొండపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం పనికి వెళ్లే మహిళలకు మహిళా చట్టాలపై మహిళలు ఏదైనా హింస కు గురి అయినట్లయితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై షీ టీం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ విద్యార్థినులు, మహిళలపై హింస , ఈవ్టీజింగ్ , సైబర్ క్రైమ్ లకు ఎవరైనా గురి అయినట్లయితే వెంటనే షీటీంను



సంప్రదించాలని సూచించారు. అలాగే ఏదైనా అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేయాలని పేర్కొన్నారు. షీ టీం ఆసిఫాబాద్ 8712670564 కు సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డోంగ్రేజ్. దేవానంద్ యాజమాన్యం ,షీ టీం సభ్యులు, శ్రీలత స్వప్న పాల్గొన్నారు.



# గ్రూప్-1 సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షకు సర్వం సిద్ధం

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే





**ఆదిలాబాదు బ్యూరో,జూన్ 08, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో ఈ నెల 9న జరగనున్న గ్రూప్-1 సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణకు పూర్తిస్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే తెలిపారు. శనివారం జిల్లాలోని శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల, సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్-1 సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణ కొరకు జిల్లాలో 13 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఆసిఫాబాద్ డివిజన్ లో 1 వేయి 271 మంది, కాగజ్ నగర్ డివిజన్‌లో 1 వేయి 512 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్ష సంబంధిత ప్రశ్నాపత్రాలు, ఓ. ఎం. ఆర్. షీట్స్ ను జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో గల స్ట్రాంగ్ రూమ్ లో పూర్తి బందోబస్తు మధ్య భద్రపరచడం జరిగిందని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఉదయం 9 గం.ల నుండి 10 గం.ల వరకు మాత్రమే అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోనికి అనుమతించడం జరుగుతుందని, 10 గం.ల తరువాత పరీక్షా కేంద్రంలోనికి అనుమతి ఉండదని తెలిపారు. బూట్లు, మొబైల్ ఫోన్లు, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రంలోనికి అనుమతించడం జరుగదని, అభ్యర్థికి సంబంధించిన వస్తువులను భద్రపరచేందుకు ఎలాంటి సౌకర్యం కల్పించడం జరుగదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి

### -బీసీ హక్కుల నేత సుంకెట పోశెట్టి



**భైంసా,జూన్ 07,సూర్య మేజర్ న్యూస్**

అసెంబ్లి ఎన్నికలలో బీసీ ప్రజలకు ఇచ్చిన మాటను రాష్ట్ర ప్రభుత్వం నిలబెట్టుకోవాలని బీసీ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ సుంకెట పోశెట్టి శుక్రవారం భైంసా పట్టణంలోని రోడ్డు భవణల శాఖ విశ్రాంతి భవనంలోని ఆవరణంలొ పాత్రికేయులతో మాట్లాడుతూ అసెంబ్లి ఎన్నికలలో బాగంగా కామారెడ్డిలొ బీసీ డిక్లరేషన్ లొ ఇచ్చిన హామిలైనటువంటి బీసీల కులగణన,స్థానిక ఎన్నికలలో 42శాతం రిజర్వేషన్లు అమలు చేయటం కోసం బీసీ కులగణన విధి విధానాలు,కులగణనకు చట్టబద్ధత కల్పించుటకై ప్రత్యేక అసెంబ్లి సమావేశం ఏర్పాటు చేసి కులగణన బిల్లు ఆమోదంతొ పాటు నిపుణుల కమిటీ ఏర్పాటు చేసి స్థానిక ఎన్నికలు నిర్వహించాలని కోరారు.అంతేకాకుండా కులగణనలో బీహార్ రాష్ట్రాన్ని మోడల్ తీసుకోవాలని బీసీ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ సుంకెట పోశెట్టి డిమాండు చేశారు.ఈ కార్యక్రమంలో వీరితోపాటు ప్రజాసంఘాల నాయకులు,లింగన్న,రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు న్యాయ సేవలు అందించాలి



**నిర్మల్ జూన్ 8, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ బార్ అసోసియేషన్ లోకి శుక్రవారం పట్టణ భాగ్యనగర్ కాలనీకి చెందిన న్యాయవాది శివచరణ్ రెడ్డిని జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి ఆహ్వానించారు.నూతన సభ్యత్వం తీసుకున్న సందర్భంగా ఆయనను బార్ అసోసియేషన్ సమావేశం ఏర్పాటు చేసి స్వాగతించారు. ప్రజలకు ఎల్లవేళలా న్యాయ సేవలు అందించాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లారెడ్డి పేర్కొన్నారు. ఇందులో బార్ అసోసియేషన్ సభ్యులు ఉన్నారు.

## మృగశిర కార్తె సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు

**భైంసా,జూన్ 08,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం న్యూ మాటేగాం గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో గ్రామస్తులు మృగశిర కార్తె పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ మృగశిర కార్తె సందర్భంగా స్వామివారి ఆశీస్సులతో ఈ ఏటా వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.



## ఆనంధీత ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం

### -రక్త దానం చేసి ప్రాణాలు కాపాడిన బుద్ధ రతన్ మరెరావు

**భైంసా,జూన్ 08,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలంలోని గుండెగావ్ గ్రామానికి చెందిన పవార్ శ్రీపల్ రక్తహీనతతో బాధపడుతున్న తరుణం లో కేవలం 5.2 హిమోగ్లోబిన్ శాతం తక్కువగా ఉండడంతో పేషెంట్ కుటుంబ సభ్యులు మరేరావు విజయ్ కి తెలుపగా వెంటనే చాకచక్యంగా స్పందించి విరి అన్న అయిన మారేరావు రతన్ కి సమాచారం అందించారు.వీరు హుటాహుటిగా హల్ద గ్రామం నుంచి భైంసాలోని




జీవన్ దాన్ రక్తనిది కేంద్రానికి చేరుకొని తన అమూల్యమైన రక్తాన్ని దానం చేసి నిండు ప్రాణాలు కాపాడరు.ఈ సందర్భంగా రక్తదాతకు ఆనందితా ఫౌండేషన్ చైర్మన్ వాడేకర్ లక్ష్మన్,విజయ్ మారెరావు,హోల్డ మాజి ఉపసర్పంచ్ అభినందనలు తెలిపారు.

## కేసుల సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్

**నిర్మల్ జూన్ 8, సూర్య మేజర్ న్యూస్**

కేసుల సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్ ఎంతగానో దోహదపడుతుందని న్యాయ సేవా సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి కర్ణ కుమార్ అన్నారు.నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రధాన న్యాయస్థానంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కక్షిదారులు, భూవివాదాలు, క్రిమినల్ కేసులు పరిష్కరించుకొని భవిష్యత్తులో మంచి స్నేహ పూర్వకంగా ఉండాలని సూచించారు.




## కొనసాగుతున్న బడి బాట కార్యక్రమం



**భైంసా,జూన్ 09,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలంలోని మిర్జాపూర్ గ్రామంలో ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం బడిబాట కార్యక్రమాన్ని కొనసాగించారు.అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యాధర్,గజేందర్,ఉపాధ్యాయులు కడారి దశరథ్,మల్లిఖార్జున్,కృష్ణారావు,సుజాత, సతీష్,అంగన్ వాడీ ఆయమ్మ జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసిన భైంసా టౌన్ కానిస్టేబుల్ భూషణ్

**భైంసా,జూన్ 08,సూర్య మేజర్ న్యూస్**

భైంసా ప్రభుత్వ ఆసుపత్రిలో పల్సి బాబు అనే పేషంట్ కు హిమోగ్లోబిన్ తక్కువ అవడం వలన డాక్టర్ కాశీనాథ్ సురేష్ బ్లడ్ డోనర్స్ వాట్సాప్ గ్రూపులో పోస్ట్ చేసిన వెంటనే భైంసా టౌన్ కానిస్టేబుల్ భూషణ్ స్పందించి రక్తనిధి కేంద్రానికి వచ్చి తన అమూల్యమైన ఏ పాజిటివ్ రక్తదానం చేయడం జరిగింది.ఇప్పటివరకు భూషణ్ అన్న ఐదుసార్లు రక్తదానం రక్తదానం చేసి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.అత్యవసర సమయంలో రక్తదానం చేసిన కానిస్టేబుల్ భూషణ్ ను ఆసుపత్రి సిబ్బంది,బ్లడ్ బ్యాంక్ సిబ్బంది,రోగి బంధువులు అభినందించారు.

